# NINTH CLASS MODEL PAPER (AP)

## SUMMATIVE ASSESSMENT - 1

### SOCIAL STUDIES PAPER - II (Telugu Version)

**Time: 2 Hr. 45 Min.** **PART - A and B** **Max.Marks: 40**

సూచనలు:

1. 15 నిమిషాల సమయం ప్రశ్నపత్రం చదవడానికి కేటాయించాలి.
2. అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయాలి.
3. పార్ట్ - A లోని ప్రశ్నలకు సమాధానాలు ప్రత్యేకంగా ఇచ్చిన జవాబుపత్రంలో రాయాలి.
4. ప్రశ్నపత్రంలో 4 సెక్షన్‌లు, 33 ప్రశ్నలు ఉంటాయి.
5. సెక్షన్ - III లోని ప్రశ్నలకు అంతర్గత ఎంపిక ఉంటుంది.
6. జవాబులను స్పష్టంగా, గుండ్రంగా రాయాలి.

సమయం: 2 గంటలు **పార్ట్ - A** మార్కులు: 30

### సెక్షన్ - I

సూచనలు: **i)** అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి. **4 × 1 = 4**

**ii)** ప్రతి ప్రశ్నకు ఒక మార్కు.

**1.** సెర్ఫ్‌లు అంటే ఎవరు?

**2.** లియోనార్డో డావిన్సీ చిత్రాలు ఏ వాదాన్ని ప్రతిపాదిస్తాయి?

**3.** యూరప్ చరిత్రలో తొలి ఆధునిక కాలం కాలపరిధి ఎంత?

**4.** అమెరికా విప్లవంలో ఉద్భవించిన నినాదమేది?

### సెక్షన్ - II

సూచనలు: **i)** అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి. **5 × 2 = 10**

**ii)** ప్రతి ప్రశ్నకు రెండు మార్కులు.

**5.** మానవతావాదులు ఎవరు? వారు ఏం బోధించారు?

**6.** కింది కాలపట్టికను చదివి ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

| కొన్ని ముఖ్యమైన తేదీలు | | |
|---|---|---|
| 1797 | - | ఇటలీపై నెపోలియన్ దాడి, నెపోలియన్ యుద్ధాలు ప్రారంభం |
| 1814 - 15 | - | నెపోలియన్ పరాజయం, వియన్నా శాంతి ఒప్పందం |
| 1821 | - | గ్రీకుల స్వతంత్ర పోరాటం ఆరంభం |
| 1848 | - | యూరప్‌లో విప్లవాలు, ఆర్థిక సమస్యలకు వ్యతిరేకంగా చేతివృత్తి కళాకారులు, పారిశ్రామిక కార్మికులు, రైతాంగ తిరుగుబాటు; రాజ్యాంగాన్ని, ప్రాతినిధ్య ప్రభుత్వాన్ని మధ్యతరగతి కోరసాగింది; ఇటాలియన్లు, జర్మన్లు, మగ్యార్లు, పోలిష్ ప్రజలు, చెక్ ప్రజలు లాంటి వారు దేశీయ రాజ్యాలు కోరసాగారు |
| 1859 - 70 | - | ఇటలీ ఏకీకరణ |
| 1866 - 71 | - | జర్మనీ ఏకీకరణ |
| 1905 | - | హబ్స్‌బర్గ్, ఒట్టోమన్ సామ్రాజ్యాల్లో స్లేవ్ జాతీయతావాదం బలం పుంజుకుంది |

ఎ) ఏకీకరణ సాధించిన యూరప్ రాజ్యాలు ఏవి?

బి) ఆస్ట్రియా రాజధాని ఏది?

సి) కాలపట్టికలోని ఫ్రాన్స్ చక్రవర్తి ఎవరు?

డి) దేశీయ రాజ్యాలు కోరినవారు ఎవరు?

**7.** ప్రస్తుతం మనం అనుభవిస్తున్న ప్రజాస్వామిక హక్కులేవి?

**8.** కింది పటాన్ని చదివి ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.




**1815 వియన్నా కాంగ్రెస్ తర్వాత యూరప్**

ఎ) ఏయే భౌగోళిక ప్రాంతాలను కలిపి గ్రేట్ బ్రిటన్‌గా పిలుస్తారు?

బి) పటంలో చూపిన రెండు ఆఫ్రికా దేశాలను రాయండి.

సి) వియన్నా కాంగ్రెస్ ఏ దేశంలో జరిగింది?

డి) పై పటం ఏ విషయాన్ని తెలియజేస్తుంది?

**9.** జాతీయ భావం, జాతీయ రాజ్యాలు అనే భావనలు ఎలా ఉద్భవించాయి?

## సెక్షన్ - III

సూచనలు: **i)** అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి. **4 × 4 = 16**

**ii)** ప్రతి ప్రశ్నకు నాలుగు మార్కులు.

**iii)** ప్రతి ప్రశ్నకు అంతర్గత ఎంపిక ఉంటుంది.

**10.** **a)** బైబిల్‌ను ముద్రించడం ద్వారా దేవుడు, చర్చిపై భావనలు ఎలా ప్రభావితం చేశాయి?

**(లేదా)**

**b)** మానవతావాద భావనలు ఇటలీలో ఉన్న పట్టణాలను ముందుగా ఎందుకు ప్రభావితం చేశాయి?

**11.** **a)** 'జాతీయ రాజ్యాలు ఆవిర్భవించిన తర్వాత రాజరిక ఆధిపత్యం క్షీణించి మధ్యతరగతి ప్రభావం పెరిగింది'. ఈ వ్యాఖ్యతో మీరు ఏకీభవిస్తారా? కారణాలు తెలపండి.

**(లేదా)**

**b)** రాబ్‌స్పియర్ భీతావహన పాలన గురించి కింది పేరాను చదివి వ్యాఖ్యానించండి.

1793 - 1794 మధ్య కాలాన్ని భీతావహన పాలనగా పేర్కొంటారు. తీవ్ర నియంత్రణ, శిక్షల విధానాన్ని రాబ్‌స్పియర్ అనుసరించాడు. రిపబ్లిక్‌కి శత్రువులుగా అతడు భావించిన ఒకప్పటి కులీనులు, మతగురువులు, ఇతర రాజకీయ పార్టీల సభ్యులు; రాబ్‌స్పియర్ పద్ధతులతో ఏకీభవించని అతడి పార్టీ సభ్యులను కూడా అరెస్టు చేసి, జైలుకు పంపించి విప్లవ ట్రైబ్యునల్ ద్వారా విచారించేవారు. వారిని న్యాయస్థానం దోషులుగా నిర్ణయిస్తే గెల్లెటిన్ ద్వారా చంపేవారు.

**12. a)** కింది ఫ్లోచార్ట్‌ను పరిశీలించి ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.




ఎ) ప్రేక్షక పౌరులు ఎవరు?

బి) జాతీయ శాసనసభలోని సభ్యుల సంఖ్య ఎంత?

సి) పై ఫ్లోచార్ట్ ఏ దేశ రాజకీయ వ్యవస్థను సూచిస్తుంది?

డి) జాతీయ శాసనసభ ఎవరిని నియంత్రిస్తుంది?

**(లేదా)**

**b)** కింది ఫ్లోచార్ట్‌ను పరిశీలించి ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.




ఫ్రెంచి సమాజంలోని ఎస్టేట్‌లు

**మూడో ఎస్టేట్‌లో కొంతమంది ధనికులు, కొంతమంది పేదలుగా ఉన్నారని గమనించండి.**

ఎ) పై పట్టిక ఏ దేశ సమాజాన్ని సూచిస్తుంది?

బి) పట్టికలోని ఎస్టేట్‌లు ఏవి?

సి) ఏ ఎస్టేట్ మాత్రమే పన్నులు చెల్లిస్తుంది?

డి) ఏ ఎస్టేట్ వారు పుట్టుకతోనే హక్కులు కలిగి ఉంటారు?

**13.** కింది ప్రదేశాలను మీకు ఇచ్చిన ప్రపంచ పటంలో గుర్తించండి.

**a)** 1. ఇంగ్లండ్ 2. భారతదేశం 3. పోర్చుగల్ 4. కేప్ ఆఫ్ గుడ్ హోప్

**(లేదా)**

**b)** 5. ఫ్రాన్స్ 6. ఆస్ట్రియా 7. ఇటలీ 8. గ్రీసు

---

| సమయం: 30 నిమిషాలు | పార్ట్ – B | మార్కులు: 10 |
|---|---|---|

---

సూచనలు: **i)** అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి. $20 \times \frac{1}{2} = 10$

**ii)** ప్రతి ప్రశ్నకు ఇచ్చిన నాలుగు ఐచ్ఛికాల్లో సరైన దాన్ని ఎంపిక చేసుకొని దాన్ని సూచించే అక్షరాన్ని బ్రాకెట్‌లో రాయండి.

**iii)** దిద్దిన, కొట్టివేసి రాసిన జవాబులకు మార్కులు ఇవ్వరు.

**iv)** ప్రతి ప్రశ్నకు $\frac{1}{2}$ మార్కు.

## సెక్షన్ – IV

**14.** బ్రిటన్‌లోని అన్ని ప్రాంతాలను ఐక్యం చేసినవారు? ( )

A) ట్యూడర్లు B) స్టువర్టులు C) లూయీలు D) జార్‌లు

**15.** 1789 సంవత్సరం ప్రాముఖ్యత ( )

A) మొదటి జేమ్స్ ఇంగ్లండ్‌కు రాజు కావడం.

B) యూఎస్ఏ రిపబ్లిక్ కావడం.

C) నెపోలియన్ ఫ్రెంచి చక్రవర్తిగా తనకు తాను ప్రకటించుకోవడం.

D) ఫ్రాన్స్ రిపబ్లిక్‌గా మారడం.

**16.** 'యుటోపియా' గ్రంథకర్త ఎవరు? ( )

A) డాంటే B) థామస్ మోర్ C) జాకబ్ బర్క్ హార్ట్ D) ఎరాస్మస్

**17.** పదహారో శతాబ్దంలో ఇటాలియన్ కళాకారులు ఉపయోగించిన శాస్త్రపరమైన అంశాలు? ( )

A) శరీర నిర్మాణ శాస్త్రం B) రేఖాగణితం C) భౌతిక శాస్త్రం D) అన్నీ

**18.** వియన్నా నగరం ఏ దేశంలో ఉంది? ( )

A) జర్మనీ B) ఇటలీ C) నార్వే D) ఆస్ట్రియా

**19.** భూమి స్తంభాకార పటాన్ని తయారు చేసినవారు? ( )

A) మెర్కేటర్ B) కోపర్నికస్ C) గెలీలియో D) హార్వే

**20.** 'స్పిరిట్ ఆఫ్ లాస్' రచయిత ఎవరు? ( )

A) లాక్ B) నెపోలియన్ C) రూసో D) మాంటెస్క్యూ

**21.** లాంగ్ పార్లమెంట్ కాలం ( )

A) 1620 - 40 CE B) 1630 - 50 CE C) 1640 - 60 CE D) 1688 - 90 CE

**22.** ఒక దేశ ప్రజలు తామంతా ఒక్కటే అనే భావన ( )

A) ఒంటరితనం B) స్వేచ్ఛావాదం C) జాతీయతా భావం D) నిరంకుశత్వం

**23.** ఫ్రెంచి విప్లవం ప్రజ్వరిల్లిన తేదీ ( )

A) 1789, జులై 14 B) 1798, జులై 14 C) 1789, జూన్ 14 D) 1798, జూన్ 14

**24.** జాకోబియన్ రాజ్యాంగం ఏ దేశానికి సంబంధించింది? ( )

A) రష్యా B) జర్మనీ C) ఇంగ్లండ్ D) ఫ్రాన్స్

**25.** జాతీయ శాసనసభ 1791లో తయారు చేసిన రాజ్యాంగ ముసాయిదా ఎవరి అధికారాలను పరిమితం చేసింది? ( )

A) పేద ప్రజలు B) మధ్య తరగతి ప్రజలు C) రాచరిక ప్రజలు D) ధనవంతులు

**26.** ఏ ప్రభుత్వ విధానంలో ప్రజలు తమ దేశ అధ్యక్షుడిని తామే ఎన్నుకుంటారు? ( )

A) నిరంకుశత్వం B) రాచరికం C) గణతంత్రం D) నియంతృత్వం

**27.** 1848 విప్లవ కాలంలో ఫ్రాన్స్ పాలకుడు ( )

A) నెపోలియన్ B) లూయీ ఫిలిప్ C) రాబ్‌స్పియర్ D) జాకోబియన్

**28.** ప్రైజ్ ఆఫ్ ఫాలీ : ? : : సోషల్ కాంట్రాక్ట్ : రూసో ( )

A) ఎరాస్మస్ B) డోనటెల్లో C) గారిబాల్డీ D) మాకియవెల్లి

**29.** మిలానో - మిలాన్ : : రోమా - ..... ( )

A) శాన్ మారినో B) పావియా C) రోమ్ D) రావెనా

**30.** భారతదేశ ప్రస్తుత రాష్ట్రపతి ( )

A) ప్రణబ్ ముఖర్జీ B) నరేంద్ర మోదీ C) రామ్‌నాథ్ కోవింద్ D) వెంకయ్య నాయుడు

**31.** భారతదేశంలో గణతంత్ర దినోత్సవాన్ని ఎప్పుడు జరుపుకుంటారు? ( )

A) జనవరి 26 B) ఆగస్టు 15 C) నవంబరు 26 D) డిసెంబరు 26

**32.** 'ప్రాతినిధ్యం లేకుండా పన్నుల విధింపు లేదు' అనే నినాదం ఏ దేశానికి చెందింది? ( )

A) యూఎస్ఏ B) ఫ్రాన్స్ C) ఇంగ్లండ్ D) ఏదీకాదు

**33.** భారత రాజ్యాంగ కర్తలు రాజ్యాంగ మూల సూత్రాలను ఏ దేశ విప్లవం నుంచి తీసుకున్నారు? ( )

A) ఫ్రాన్స్ B) డెన్మార్క్ C) టర్కీ D) ఆస్ట్రియా

**రచయిత: ఎస్.వి.కృష్ణారెడ్డి**